క్లుప్తంగా

పుస్తకాల బహూకరణ

వలిగొండ : మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి స్థానిక కవి, రచయిత రెబ్బ మల్లికార్జున్ రచించిన తెలంగాణ దారి దీపాలు అనే పుస్తకాలను ఆదివారం గ్రంథాలయ చైర్మన్ పబ్బు వెంకటరమణ అందజేశారు. కార్యక్రమంలో పాలకుర్ల వెంకటేశం, పారుపెల్లి నర్సింహ, ఈరపాక దశరథ, పిట్టల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ

వలిగొండ : మండలంలోని పులిగిళ్లలో పంజాల జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వాకిటి అనంతరెడ్డి, పంజాల జైహింద్ గౌడ్, హరిశంకర్ గౌడ్, సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, బెలిద నాగేశ్వర్, పైళ్ల రవీందర్ రెడ్డి, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

శత జయంతిని ఘనంగా నిర్వహించాలి

భువనగిరి : ఈ నెల 20న చకిల శ్రీనివాస్‌రావు శతజయంతిని ఘనంగా నిర్వహించాలని చకిలం శ్రీనివాస్‌రావు విగ్రహావిష్కరణ కమిటీ నాయకులు పోచంపల్లి రమణారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని కాచరాజు మినీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఆకవరం రమేష్, కాచరాజు జయప్రకాష్‌రావు, రామేశ్వర్‌రావు, రామకృష్ణ, సురేందర్‌రావు, సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉర్సు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండలోని హజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఉర్సు ఆదివారం కొనసాగింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సిలివేరు అంజయ్య బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గణం నర్సింహ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పంచాయతీ నిధులపై ఫ్రీజింగ్ తొలగించాలి

మోత్కూరు : గ్రామ పంచాయతీ నిధులపై విధించిన ఫ్రీజింగ్‌ను తొలగించి గ్రామ పంచాయతీలో పని చేస్తున్న మల్టిపర్పస్ కార్మికులకు, సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పంచాయతీ నిధులపై రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజింగ్ విధించడంతో ప్రతిరోజు రాత్రనక, పగలనక వెట్టిచాకిరి చేస్తూ అరకొర వేతనాలతో జీవనం సాగిస్తున్న పంచాయతీ మల్టిపర్పస్ వర్కర్లుగా నిరుపేదలే ఎక్కువగా పని చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను ఆదివారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్క అశోక్ పరిశీలించారు. ఆయన వెంట నాయకులు శ్రీ రాం మల్లేష్, పిట్టల వెంకటేష్, లింగస్వామి, ముంత లింగస్వామి తదితరులు ఉన్నారు.

మాల మహానాడు మండల అధ్యక్షుడిగా లతీఫ్

అడ్డగూడూరు : మాల మహానాడు అధ్యక్షుడిగా మండల పరిధిలోని కోటమర్తి గ్రామానికి చెందిన లతీఫ్‌ను నియమిస్తూ ఆదివారం మాల మమహానాడు జిల్లా అధ్యక్షుడు మెట్టు హరి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల యాదగిరి, బొడ్డుగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు రేఖల ఇమ్మానియేల్, శీలం జక్కయ్య, రాజారావు, అనిల్ కుమార్, నర్సయ్య, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

వలిగొండ : మండలంలోని మొగిలిపాకలో నూతనంగా నిర్మించనున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి ఆదివారం రూ. 2 లక్షల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని శశికలారెడ్డి, నర్సింహ, భిక్షపతి, మల్లయ్య, శంకరయ్య, సత్యరాములు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

గుండాల : మండలంలోని బూర్జుబావి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ఆదివారం ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీర్లా ఫౌండేషన్ వైస్ చైర్మన్ యాదగిరి గౌడ్, ప్రజా ప్రతినిధులు కొర్న నరేష్, రాంరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు కొలుకొండ యాదగిరి, రాజరత్నం, వెంకటాద్రి, రవికుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ

బీబీనగర్ : మండలంలోని గూడూరు గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై గల టోల్‌ప్లాజా వద్ద ఆదివారం వాహనాల రద్దీ నెలకొంది. శనివారం శివరాత్రి కావడంతో బ్రహ్మోత్సవాలకు జంట నగరాల నుంచి ప్రజలు తరలిరావడంతో పాటు యాదాద్రి పుణ్యక్షేత్రానికి భక్తులు రావడంతో టోల్‌వద్ద తిరుగు ప్రయాణంలో వాహనాల రద్దీ నెలకొంది.

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

భువనగిరి : ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని హిందువాహిని రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిశ్చంద్రారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ 393వ జయంతి సందర్భంగా హిందూవాహిని భువనగిరి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ చౌరస్తా నుంచి హన్మాన్‌వాడ వరకు శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశ సంస్కృతిని, హిందూ ధర్మాన్ని కించపరుస్తున్న ద్రోహులను తరిమి కొట్టడానికి హిందువాహిని కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. దేశాన్ని నాశనం చేసే వారిని చూస్తు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అంతకు ముందు శోభయాత్రకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, హిందూవాహిని రాష్ట్ర కో కన్వీనర్ గీస ఆనంద్, ఎర్రోజు శేషసాయి, జిల్లా కన్వీనర్ భరత్, పట్టణ అధ్యక్షుడు కదారి శివ కుమార్, నాయకులు రత్నపురం ప్రవీణ్‌కుమార్, ఉదరి రామరాజు, శ్రీరామ్, సందీప్, అనిల్, శ్రీకాంత్, శ్రీధర్, భరత్, మహేష్, రవికుమార్ చందు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. మీనానగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సూదగాని రాజు, యూత్ సభ్యులు పచ్చిమట్ల రాజు, సురేష్, పోత్నక్ సన్నీ, మాదాసు ఋత్విక్, సాయితేజ, ప్రణయ్, సాయి చరణ్, వీరస్వామి, వినోద్, రమేష్, వరుణ్, ఉదయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఛత్రపతి శివాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తీసుకోవాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని పటేల్‌గుడెం గ్రామంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ పద్మ యాదిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పిక్క శ్రీనివాస్, నర్సింహులు, శివాజీ యూత్ అసోసియోషన్ నాయకులు గణేష్‌రెడ్డి, శంకర్, వినోద్, రాజు, సాయికుమార్, బాలరాజు, నవీన్, శివాజీ, మధు పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ యువసేన ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలేరు రంగనాయక గుడి నుంచి కనుకదుర్గ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుదగాని హరిశంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్, అయిలి సందీప్, సంపత్, రాజు, భాస్కర్, ఆనంద్, అరవింద్, వినీత్, ఉదయ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీజేపీ, శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతిని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు కోరె మల్లేశం, మజ్జిగ నరేష్, ఇంద్రారెడ్డి, సత్యనారాయన, రాజు, గజరాజు కాశీనాథ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతిని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షులు బిళ్లపాటి గోవర్ధన్‌రెడ్డి, కాంబోజు మహేందర్, సకినాల వివేక్, పిట్టల సంపత్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణు, దోర్నాల హరీష్, నవీన్, గణేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, వినోద్, కుమ్మరి లక్ష్మణ్, కాకళ్ల ఉపేదంర్, గవ్వల సిద్దేశ్వర్, మాయకోటి రాజు, సంగెం వేణు, మార్క శివ, ఎర్రగోకుల రాజు, గౌటి భరత్ కుమార్, గద్దె సందీప్, ఎండీ హమ్మద్, గడ్డం కృష్ణ, ఆడెపు గణేష్, ఎండీ బాబు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలో శివాజీ మహారాజ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నుంచి తెలంగాణ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బీర్ల ఐలయ్య, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, శివ, జగదీష్, సందీప్, రాజు గౌడ్, క్రాంతి, వేణు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని అరూర్ గోకారం, కెర్చిపెల్లి గ్రామాల్లో విశ్వ హిందూ పరిషత్, ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్,అరుణ్, మహేష్,లింగ స్వామి, శివకుమార్, మనితేజ, సతీశ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పలు గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, దివాకర్‌రెడ్డి, మధన్‌మోహన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, సుధాకర్, లక్ష్మణ్, రమేష్, యాదిరెడ్డి, రుద్రయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పట్టణ కేంద్రంలోని శివాజీ మహా రాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ముక్కర్ల గణేష్, రాంపల్లి మహేష్, పీఏసీఎస్ చైర్మన్ బాలనర్సింహ, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్, పాండు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆదివారం శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు కండె అరుణ్‌కుమార్, ప్రధానకార్యదర్శి అంకం సాయి, గౌరవ అధ్యక్షుడు ఎన్నం శివకుమార్, వీహెచ్‌పీ రాష్ట్ర సహాయకార్యదర్శి తోట భానుప్రకాశ్ ఆవిష్కరించారు. అంతకుముందు పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కటకం తుకారాం, చిక్క కృష్ణ, గంజి బస్వలింగం, నర్సింహ, బల్ల దుర్వాసులు, డబ్బీకార్ సాహేశ్, రాము, రంగారెడ్డి, పాండురంగశాస్త్రి, మహేందర్, ప్రభాకర్, శేఖర్, నిఖిల్, ప్రవీణ్, పెద్దల సుధాకర్, అరవింద్, భానుచందర్,అనిల్, శివచారి, గణేశ్, నరేందర్, పాశం ప్రవీణ్, రామకృష్ణ, రజనీకాంత్, జయసూర్య, నవీన్, సిద్దు పాల్గొన్నారు.



భువనగిరి : శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీర శివాజీ యూత్ సభ్యులు



భూదాన్‌పోచంపల్లి : ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆలేరురూరల్ : ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్



మోత్కూరు : ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు



బొమ్మలరామారంలో..

ఘనంగా శతఘటాభిషేకం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్ర పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శతఘటాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నేటినుంచి బిందెలలో పవిత్ర జలాలను తీసుకుని ప్రదర్శనగా వచ్చి శివలింగానికి జలాభిషేకం చేశారు. ఉదయం యజ్ఞం, హనుమాన్ అభిషేకం, రుద్రాభిషేకం, భక్తులకు అన్నదానం చేశారు. కాగా మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, కౌన్సిలర్ బోగ భానుమతివిష్ణు, టైఅండ్‌డై అసోషియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు వలందాసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

వలిగొండ : ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దాసిరెడ్డి గూడెంలో చావా ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని ఎం తుర్కపెల్లికి చెందిన సంపంగి వంశీ కి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 2 లక్షల ఎల్‌ఓసీని అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమిరెల్లి సరితా సనంజీవ రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేశం , పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, బండారు శ్రీనివాస్ రావు, పలుసం రమేష్, గుండు శేఖర్ రెడ్డి,బెల్లి నర్సింహ, వైద్యులు రాజ్ కుమార్ ఆశ్లేష పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దంతూర్ గ్రామంలో ఆదివారం కొత్త రంగయ్యగౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని కిమ్స్, సన్‌షైన్ ఆస్పత్రి సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త రాజుగౌడ్, డాక్టర్లు కొత్త అనిత, ఉమేశ్‌శర్మ, సూర్యకిరణ్, కె. సింధు, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న కడగంచి రమేష్



యాదగిరిగుట్టరూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న సుధగాని హరిశంకర్ గౌడ్

చౌటుప్పల్ : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆరెగూడెం, పెద్దకొండూర్, గుండ్లబావి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన కార్నర్ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల ధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, సర్పంచ్ కాయితి రమేష్‌గౌడ్, ఎంపీటీసీ బద్దం కొండల్‌రెడ్డి, నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, మన్నె ప్రతాప్‌రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, మునగాల మహిపాల్‌రెడ్డి, పెద్దిటి చంద్రారెడ్డి, దూర్క కృష్ణ, మహిపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి, కట్ట కృష్ణ, చినుకని మల్లేశం, అనంతుల అయిలయ్య, రమేష్, మహేష్, జంగారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

రాజాపేట : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని నెమిల గ్రామంలో ప్రజాగోస- బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్నర్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సర్పంచ్ మేకంల మమత రమేష్, శక్తికేంద్రం ఇన్‌చార్జీ మాయకోటి రాజు, బూతు అధ్యక్షుడు పోచంగళ్ల జాంగీర్, అనీల్, మెండు భగవాన్‌రెడ్డి, సిద్దేశ్వర్, పోచంగళ్ల అశోక్, ప్రవీణ్, శివకుమార్, శేఖర్, సిద్దులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్య పెడుతున్న బీఆర్ఎస్

తుర్కపల్లి: ప్రజలను మభ్య పెడుతూ బీఆర్ఎస్ పాలన కొనసాగిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్, కొలను చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జు వల్లకాటి వెంకటేశం అధ్యక్షతన ప్రజా గోస- బీజేపీ భరోసా కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, రామచంద్రం, శేఖర్‌యాదవ్, శత్రునాయక్, సర్పంచ్ జక్కుల శ్రీవాణివెంకటేశం, పడాల శ్రీనివాస్, నాగారాజు, రాముల, మహేశ్, సాయి, మేకల పాండు, భాస్కర్, ర్యాకెల రమేశ్, చాంద్ పాష, మహేందర్ పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

మోత్కూరు : అవినీతి పాలనకు చరమ గీతం పాడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ కడగంచి రమేష్ అన్నారు. మండలంలోని దాచారం, పాడిచేడు, పాలడుగు గ్రామాల్లో ఆదివారం జరిగిన ప్రజా గోస–బీజేపీ భరోసా శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు జినుకల మల్లయ్య, ధీటి సందీప్, ధీటి సతీష్, మధుసూదన్, రహదారపు మల్లేషం, కొండల్, గౌరు శ్రీనివాస్, చంద్రశేఖర్, నాగార్జున్‌రెడ్డి, రవి, వెంకన్న, మాజీ ఎంపీపీ సంధ్యారాణి, రాజు, దయాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకన్న, నర్సింగ్, మహేష్, సైదులు, అమీర్‌పాషా, గణేష్, శ్రీను, హరికృష్ణ, రవి, అయిలయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

వలిగొండ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పనుమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పహిల్వాన్‌పురం, గోల్లేపెల్లి గ్రామాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో దంతురు సత్తయ్య, సుధాకర్, రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, వట్టిపెళ్లి సంతోష్,రేపాక పాండు పాల్గొన్నారు.

'గంధమల్ల రిజర్వాయర్‌ను గాలికొదిలేసిన కేసీఆర్'

యాదగిరిగుట్ట రూరల్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఆలేరు ప్రాంతలో నిర్మించాల్సిన గంధమల్ల రిజర్వాయర్‌ను కేసీఆర్ గాలికొదిలేశారని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని రామాజీపేట గ్రామంలో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ గౌడ్, కాదూరి అచ్చయ్య, సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, శక్తికేంద్ర ఇన్‌చార్జ్ గజం సంతోష్, బూత్ అధ్యక్షులు ఆరె నర్సింహ, మక్కల దుర్గయ్య, గంధమల్ల మహేష్, నవీన్, శ్రీరాములు, ప్రసాద్, పరమేష్, నాదం, యాదగిరి పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

భువనగిరిటౌన్ : గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న పాదయాత్ర ఆదివారం భువనగిరికి చేరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా ప్రభుత్వం వెట్టి చాకిరి చేపిస్తుందని ఆరోపించారు. జీఓనంబర్ 51ని రద్దు చేయాలన్నారు. పంచాయతీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉద్యమం ఆగదన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేశం, కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గ్యార పాండు, వెంకటయ్య, గణపతిరెడ్డి, వినోద్‌కుమార్, మహేష్, గోపాల స్వామి, మత్తిని వెంకటేశ్వర్లు, మల్లేశం, దాసరి పాండ, మాయ కృష్ణ, భాగ్య, మాతయ్య, ఆంజనేయులు, పోతరాజు జహంగీర్, వెంకటేశం పాల్గొన్నారు.



పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

భక్తిశ్రద్ధలతో శివ పార్వతుల కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా శివాలయాల్లో ఆదివారం తెల్లవారుజామున శివపార్వతుల కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు శ్రీధర్‌బాబు, బండమీది మల్లేషం, శైలజ, విజ య, లింగస్వామి, శిరీష, మాజీ సర్పంచ్‌లు రమనగోని శంకర్ దీపిక, గోవర్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ, పర్వతాలు, శేఖర్, భా స్కర్, కృష్ణమూర్తి, రాజేంద్రప్రసాద్, కేథారినాథ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారు జామున స్వామి వారి కళ్యాణం, అగ్ని గుండాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గుట్ట వద్ద కళ్యాణ మండపంలో బుగ్గ రామలింగేశ్వర స్వామి వారి కల్యాణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండపం సమీపంలో ఏర్పాటు చేసిన అగ్ని గుండాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కడవెండికి చెందిన సాదుల లింగమ్మ, యాకయ్య, ధర్మాపురం గ్రామానికి చెందిన అంకెర్ల సంగీత, రమేష్, ఉప్పలంచకు చెందిన మాదాసు సరోజ ఆంజనేయులు దంపతులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ల విజయనర్సిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ శారదసంతోష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మీమారయ్య, మాజీ సర్పంచ్ సత్తయ్య, రవి, సోమిరెడ్డి, దా మోదర్‌రెడ్డి, యాదిరెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో

మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్ఠించిన నల్ల నువ్వుల శివ లింగాన్ని ఆదివారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఉద్ఘాటన కార్యక్రమం జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామచంద్రు గౌడ్, అరవిందరాయుడు, శ్రీను, అంజయ్య, రాజయ్య, మ త్స్యగిరి, జనార్ధన్, అంజయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరు గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, అన్నపూర్ణ దేవీ ఆలయాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి రుద్రాభిషేకం చేశారు. శివపార్వతుల కల్యాణం నిర్వహించి గ్రామంలో ఊరేగింపు చేపట్టారు.

వైభవంగా రథోత్సవం

భువనగిరి : పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకుని ఆదివారం రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జనగాం కవితనర్సింహచారి,బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నర్ల నర్సింగరావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ పచ్చల కట్టసోమేశ్వరాలయం, దోబివాడలోని దక్షిణేశ్వరాలయం, బ్రా హ్మణవాడలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయం, ఆజాద్ రోడ్డు, ఖిలానగర్‌లో శివాలయాలతో పాటు మండలంలోని కూనూరు, నాగిరెడ్డిపల్లి గ్రామంలోని రమణేశ్వరం, అనంతారం గ్రామాల్లోని శివాలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు సిద్దగురు రమణానంద మహర్షి, సహదేవ్, హరికిషన్‌గౌడ్, శ్రీధర్, చంద్రశేఖర్‌గౌడ్, రామకృష్ణ, చంద్రశేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలోని నల్ల వీరభద్రేశ్వరస్వామి ఆలయ మహోత్సవాలు ఆదివారం 101 యూత్ అసోసియోషన్ ఆధ్వర్యంలో రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వంగూరి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో శివరాత్రి ఉపవాసదీక్ష భక్తులకు మహాన్నదానం నిర్వహించారు. కాగా మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ మోటె రజితరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు చేరాల సుధీర్ కుమార్, చేరాల లింగస్వామి, కిరణ్, విక్రమ్, కట్కూరి లింగస్వామి, క్రాంతికుమార్, పుప్పాల రవి, నవీన్, సతీష్, శంకర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

గుండాల : మహా శివ రాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం శివ పార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాలను చేపట్టారు

ఆత్మకూరు(ఎం): శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రహీంఖాన్‌పేట శివాలయంలో ఆదివారం ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

రామన్నపేట : దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సిరిపురం గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ పార్వతీ పరమేశ్వరస్వామి కల్యాణం మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, ఆలయచైర్మన్ నన్నూరి నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి అప్పం రామేశ్వరం, నిర్మల నర్సింహ, భాస్కర్, పున్న వెంకటేశం, రవిందర్‌రెడ్డి, స్వామి, ధర్మకర్తలు వెంకటనర్సు, పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాల స్వామి కల్యాణం

బీబీనగర్: మండలంలోని మహాదేవ్‌పురం గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, సర్పంచ్ వే ణుగోపాల్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని మహాదేవ్‌పురం, చిన్నరావులపల్లి గ్రామాల్లోని ఉమామహేశ్వర, రామలింగేశ్వర స్వామి ఆలయాల బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంబం అనిల్‌కుమార్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు బాలమణిదేవదాసు, వేణుగోపాల్ పాల్గొన్నారు.



రామన్నపేట : కల్యాణం మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



భూదాన్‌పోచంపల్లి : రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

సంక్షిప్త సమాచారం

21న వ్యాసరచన పోటీలు

భువనగిరి : అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురష్కరించుకుని ఈ నెల 21న విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించనున్నట్లు మాతృభాష పరిరక్షణ సమితి అధ్యక్షుడు కాచరాజు జయప్రకాష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం 9032005753 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

యాదగిరిగుట్ట: మండలంలోని మాసాయిపేటకు చెందిన చిన్నారి బుడిగ అన్విత్‌కు మంజూరైన రూ.3.50లక్షల ఎల్‌ఓసీని ఆదివారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాబు రావు గౌడ్, మాజీ ఎంపీటీసీ బాలరాజుగౌడ్, కృష్ణయ్య, బాలసిద్దులు, సైదులు, భాస్కర్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని నిరసన

వలిగొండ : మండలంలోని వేములకొండకు చెందిన గ్రామానికి చెందిన గాజుల యాదగిరి తనను నమ్మించి మోసం చేసి 13 తులాల బంగారు ఆభరణాలు, రూ. 15 లక్షల నగదు తీసుకుని ఇవ్వడం లేదని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధితురాలు బీసు అంజమ్మ ఆదివారం యాదగిరి ఇంటి ఎదుట కూర్చుని నిరసన తెలిపింది. నిరసనకు గ్రామంలోని పలువురు మహిళలు మద్దతు తెలిపారు.

అమృతమ్మ సేవలు మరువలేనివి

ఆత్మకూరు(ఎం): మాజీ ఎంపీపీ జన్నాయికోడె అమృతమ్మశంకరయ్య మండల అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ జన్నాయికోడె అమృతమ్మశంకరయ్య జ్ఞాపకార్థం ఆదివారం రాత్రి వారి కుమారులు జన్నాయికోడె నగేష్ , యుగంధర్, నేతాజి, శివాజీ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రైతు సమితి మండల కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, ఎస్‌ఐ గర్షకోట మధు, ఎస్ఎంసీ చైర్మన్ కోరె బీరప్ప, మాజీ సర్పంచ్‌లు చందర్ గౌడ్, లక్ష్మారెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

'పారిశ్రామిక కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహిస్తాం'

భువనగిరిటౌన్ : పారిశ్రామిక కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య అన్నారు. ఆదివారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామిక కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులకు ఉపయోగం లేదన్నారు. కార్పొరేట్ మేలుకోరే విధంగా లేబర్ కోడ్‌లు తీసుకొచ్చారన్నారు. ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటల పని విధానం తీసుకోవచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర భారత దేశంలో నుంచి ఇతర ప్రాంతాల నుంచి వలస కార్మికులు తెలంగాణకు వచ్చి పనులు చేస్తున్నారని తెలిపారు. వారి శ్రమను దోపిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సీటీఐయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం, కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, నాయకులు పండు, కృష్ణ, మాతయ్య, భాగ్య ఉన్నారు.